క్లుప్తంగా

సమస్యలపై గళమెత్తిన గ్రామస్తులు



సుంకరపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీఓ వీజేవీ రమణ

తాళ్లరేవు: సుంకరపాలెం పంచాయతీలో నెల కొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు గళమెత్తారు. మంగళవారం సర్పంచ్, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు టిళ్లపూడి నాగేశ్వరరావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామస్తులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కొద్దిసేపు సభ రసాభాసగా జరిగింది. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీఓ వీజేవీ రమణ, పంచాయతీ కార్యదర్శి వలీబాబా తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు మోపూరి వెంకటేశ్వరరావు, వడ్డి ఏడుకొండలు, మోపూరి రెడ్డినాయుడు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకం



సుంకటరేవులో కొబ్బరి మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సుబ్బరాజు, డ్వామా పీడీ వెంకటలక్ష్మి

తాళ్లరేవు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సన్న, చిన్నకారు రైతుల ఆర్థికాభివృద్ధికి పొలాల్లో పండ్ల తోటల పెంపకం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు తెలిపారు. మంగళవారం పోలేకుర్రు పంచాయతీ పరిధిలోని దడాల సింహాద్రమ్మ వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే సుబ్బరాజు కొబ్బరి మొక్కలు నాటి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి మాట్లాడుతూ రైతులు ఆదాయ ఆర్జనతోపాటు ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సత్యన్నారాయణ, ఏపీఓ టి.తేజశ్వి, దడాల బుజ్జిబాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, ధూళిపూడి బాబి తదితరులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

అల్లవరం: హార్టీకల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు కొబ్బరి, మామిడి, కోకో, నిమ్మ వంటి ఫలసాయాన్ని అందించే మొక్కలను అందిస్తున్నామని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. ఉపాధి ఏపీఓ రాజామణి ఆధ్వర్యంలో మంగళవారం ఓడలరేవులో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మూడేళ్ల పాటు నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తామన్నారు. పండ్లతోటల పెంపకంతో రైతులు లాభాలు పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు, మెట్ల రమణబాబు, కొల్లు విష్ణుమూర్తి, నాతి లెనిన్‌బాబు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ పార్కు ఏర్పాటు అభినందనీయం



మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావును సత్కరిస్తున్న వాకర్స్, క్రీడాకారులు

అమలాపురం టౌన్: అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడాస్థలం క్రీడాకారులు, వాకర్లు రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావును మంగళవారం సాయంత్రం సత్కరించారు. ఈ క్రీడా స్థలంలో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు (స్పోర్ట్స్ పార్కు)ను ఉదయం ప్రారంభించారు. మంత్రి సుభాష్ ఆ స్పోర్ట్స్ పార్కును సాయంత్రం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడాభివృద్ధికి ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అమలాపురం పట్టణ వాసిగా, పాఠశాల క్రీడా స్థలం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి సుభాష్ అన్నారు. క్రీడాభిమానులు ముంగర ప్రసాద్, దొంగ శ్రీను, చప్పిడి శోభన్ బాబు, కుడుపూడి త్రినాథ్ పాల్గొన్నారు.

డెంగీ పట్ల అప్రమత్తంగా ఉండండి

మామిడికుదురు: డెంగీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని రాజోలు యూనిట్ ఆఫీసర్ యెరుబండి ఆదినారాయణ సూచించారు. జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం లూటుకుర్రు పీహెచ్‌సీ పరిధిలో డాక్టర్ కె.సత్యవతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇంట్లోను ఇంటిబయట నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి తొట్టిలు, ట్యాంకులు, సంపులపై మూతలు అమర్చాలని సూచించారు.



అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రక్తదానం చేస్తున్న పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



పాతయింజరం వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఉప్పలగుప్తంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సంపదరావు, రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, నాయకులు



బండారులంక దంగేటివారిపాలెం వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు



అమలాపురం పేరూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వైఎస్సార్ సంక్షేమ పాలన దేశానికే ఆదర్శం

- వైఎస్సార్ జయంత్యుత్సవంలో రాజ్యసభ సభ్యుడు బోస్
- అభిమాన నేతకు వాడవాడలా నీరాజనాలు
- అమలాపురంలో రక్తదాన శిబిరం
- రోగులకు పండ్లు, దుప్పట్ల పంపిణీ

అమలాపురం టౌన్: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. డాక్టర్ వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూలు సెంటరులో మంగళవారం ఉదయం నిర్వహించిన జయంత్యుత్సవంలో బోస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, నియోజకవర్గ పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ పాలనలో అమలు చేసిన పథకాలను వివరించారు. తండ్రికి తగ్గ తనయుడిలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన అయిదేళ్లు ఆదర్శవంతమైన సంక్షేమ పాలనను అందించారన్నారు. తొలుత హైస్కూలు సెంటరులోని డాక్టర్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వారు పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేసి పంచారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో డాక్టర్ శ్రీకాంత్‌తోపాటు 20 మంది పార్టీ నాయకుల, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, దుప్పట్లు పంచారు. అమలాపురం సమీపంలోని హరి మనో వికాస దివ్యాంగుల కేంద్రంలో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, అమలాపురం ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామగోపాల్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, అమలాపురం పట్టణం, రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు సంసాని బులినాని, గుత్తుల చిరంజీవి, పార్టీ అనుబంధ కమిటీల జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, షేక్ అబ్దుల్ ఖాదర్, సూదా గణపతి, జాన గణేష్, మిండగుదటి శిరీష్, జిల్లెళ్ల రమేష్, తోరం గౌతమ్ రాజా, కుడుపూడి బాబు, పొగాకు శ్రీను, పార్టీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి దంతులూరి రోహిత్ వర్మ, యువజన నాయకులు దూడల ఫణి, కేతా భాను తేజ, పార్టీ నాయకులు కుడుపూడి భరత్ భూషణ్, సరెళ్ల రామకృష్ణ, ఉండ్రు బాబ్జి, కొల్లాటి దుర్గాబాయి, ఈతకోట శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జన హృదయ నేతకు ఘన నివాళి

ఉప్పలగుప్తం: జనహృదయ నేత, దివంగత డాక్టర్ వైఎస్సార్ జయంతిని మండలంలోని ఉప్పలగుప్తం, ఎన్.కొత్తపల్లి, వాడపర్రు,, భీమనపల్లిలో ఆయన విగ్రహాలకు అభిమానులు పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రం ఉప్పలగుప్తంలో మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో నాయకులు వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, సర్పంచులు కడిమి చిన్నవరాజు, జొన్నాడ శ్రీ దుర్గ, ఎంపీటీసీ పెట్టా అప్పారావు, కొంకి ఏడుకొండలు, ఆయా విభాగాల జిల్లా అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, చీకట్ల కిషోర్, కార్యదర్శులు దంగేటి దొరబాబు, బడుగు మేరీ కుమారి, పొగాకు శ్రీను, ఆయా విభాగాల మండలం అధ్యక్షుడు పోతుమూడి కొండబాబు, ఓగూరి విజయకుమార్, యనమదల పల్లంరాజు, కోటం లోవరాజు, మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు, పార్టీ నాయకులు కాట్రు కృష్ణ, సలాది సతీష్, చప్పిడి దుర్గారావు, మోటూరి సత్యంకాపు, భోగిశెట్టి నరసింగరావు, లంకే సూరిబాబు, కుంచే స్వామి,



అమలాపురం హైస్కూలు సెంటరులో కేక్ కట్ చేస్తున్న రాజ్యసభ సభ్యుడు బోస్, ఎమ్మెల్సీలు సూర్యనారాయణరావు, ఇజ్రాయిల్, కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్

పెయ్యల రమణ, కోరుకొండ కిరణ్, ఊటాల రామాంజనేయులు, ఆకుల చిన్ని, మేడిశెట్టి సూరిబాబు, బడుగు గణేష్, గెడ్డం కిరణ్‌కుమార్, యాళ్ల చిన్న, లంకే శ్రీను, మెట్ల శ్రీను, మచ్చా లోవ రాజు, బీర బాలరాజు, శీలం సూరిబాబు, చిక్కం నాగబాబు, చీకట్ల రెడ్డి నాయుడు, రేవు రాజేష్, జొన్నాడ చిన్ని, కుంచే అర్జున్ పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

అల్లవరం: సంక్షేమ పాలనతో ప్రజల హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కొలువయ్యారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. కోడూరుపాడు సెంటర్లో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ జయంత్యుత్సవంలో ముఖ్య అతిథులుగా పినిపే శ్రీకాంత్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ హాజరయ్యారు. మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్‌ని శ్రీకాంత్ కట్ చేసి ఎమ్మెల్సీ ఇజ్రాయిల్‌కు తినిపించారు. ఎంపీపీ కొనుకు బాపూజీ, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, వైఎస్సార్ సీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతా రామకృష్ణ, సర్పంచ్ సాధనాల వెంకటరావు, ఎంపీటీసీలు రాజేశ్వరీ, శ్రీశాంతిభవాని, గుబ్బల రంగనాథస్వామి,



అల్లవరం మండలం కోడూరుపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

పార్టీ నాయకులు పరమట శ్రీను, దొమ్మేటి శ్యాంప్రకాష్, నాతి శ్రీనివాసరావు, జల్లి శ్రీను, కలగట వెంకటేశ్వరరావు, బొంతు కృష్ణమూర్తి, పేరి పంతులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్ మండలంలో..

అమలాపురం రూరల్: పేరూరు విశ్వేశ్వర అగ్రహారంలో వైఎస్సార్ విగ్రహానికి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, మండలపార్టీ అధ్యక్షుడు గుత్తుల చిరంజీవిరావు, మాజీ జెడ్పీటీసీ కుడుపూడి వెంకటేశ్వరబాబు, సర్పంచ్ దాసరి అరుణ, ఎంపీటీసీ దొంగ అంజనీయులు, వాసంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈదరపల్లిలో హరి మనోవికాస కేంద్రంలో శ్రీకాంత్ దివ్యాంగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. బండారులంక దంగేటివారి పాలెం సెంటర్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిశెట్టి శ్రీనివాసరావు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు జాన జగదీష్ చంద్ర గణేష్, జిల్లా కోశాధికారి కాలెపు శ్రీనివాసరావు మాజీ జిల్లా కార్యదర్శి సరెళ్ళ రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూటుకూరి సుబ్రహ్మణ్యం, నాయకులు అంకం పెదరాజు, కూర్మా క్రీస్తుబాబు, గుత్తుల సురేష్, దంగేటి మహేష్, ముషిణి నాగరాజు, పెదపూడి బాబురావు, గోసంగి శ్రీను, కాశిన చిట్టిరాజు, వాసంశెట్టి సత్తిపండు, గుత్తుల మురుగులరాజు పాల్గొన్నారు. ఇందుపల్లి వంతెన వద్ద వైఎస్సార్ విగ్రహానికి కుడుపూడి ప్రసాద్ దొమ్మేటి శ్రీను, బొంతు ప్రకాష్, చొల్లంగి శ్రీను, దొమ్మేటి రాంబాబు, కొవ్వూరు బాబి, కుడుపూడి రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

యానాం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని స్థానిక బొటానికల్ గార్డెన్స్ వద్ద మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి ఆర్ఏఓ మునిస్వామి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్, మున్సిపల్ కమిషనర్ అఖిల్, ఎస్సైలు కట్టా సుబ్బరాజు, శేరు నూకరాజు, పీఆర్ఏఓ కొల్లు ప్రసాద్ పాల్గొన్నారు. యానాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థాని దినేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు.

మహానేత విగ్రహాల వద్ద వేడుకలు

ముమ్మిడివరం: మహానేత వైఎస్సార్ జయంతిని మంగళవారం ముమ్మిడివరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలమ్మ చెరువు వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కర్రివానిరేవు, అన్నంపల్లి, పదవ మైలు సెంటర్, సీహెచ్ గున్నేపల్లి, గేదెల్లంక, అయినాపురంలో వైఎస్సార్ జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ, పెయ్యల చిట్టిబాబు, కాశి బాలమునికుమారి, జెడ్పీటీసీ కుడిపూడి శంకర రావు, కోలా బాబ్జీ, జగతా పద్మనాభం, కాశి రామ కృష్ణ, రాయపురెడ్డి జానకీరామయ్య, బొంతు సత్య శ్రీనివాస్, చింతా నాగమునీంద్రరావు, వేటుకూరి బోసురాజు, సరిపెల్ల రామకృష్ణంరాజు, కోన శ్రీనివాసరావు, టి.శాంతి సుధ, వరసాల రమాదేవి పాల్గొన్నారు.

తాళ్లరేవులో మహిళలకు చీరలు, రోగులకు పండ్ల పంపిణీ

తాళ్లరేవు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు చింతలపాటి శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ దొమ్మేటి సామ్యూల్ సాగర్ తదితరులు కొనియాడారు. మంగళవారం మండలంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక చెరువుగట్టు సెంటర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు. అనంతరం స్థానిక సామాజిక ఆస్పత్రిలోని రోగులు, సిబ్బందికి పండ్లు, రొట్టెలను గోవిందకుమార్ తదితరులు పంపిణీ చేశారు. రాష్ట్ర వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధికార ప్రతినిధి ఉంగరాల సంతోష్, జిల్లా కార్యదర్శులు అంకాడి అంజిబాబు, కాలా వెంకటరమణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రేవు మల్లీశ్వరి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ పందిరిపల్లి రాజేష్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ దడాల జగదీశ్వరరావు, తాళ్లరేవు కన్వీనర్ ఆకుల వెంకటేశ్వర్లు, మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శులు బొంతు మోహన్, మోకా మధు, రెడ్డి సతీష్, వైస్ ఎంపీపీ డి.నాగేంద్రప్రసాద్, నాయకులు కొపనాతి నాగరాజు, మట్టపర్తి లోవరాజు, కాశి లక్ష్మణస్వామి, వెంటపల్లి వాసంతి, పెట్ల సూర్యనారాయణరాజు, శాంతకుమారి, సర్పంచ్‌లు వెంటపల్లి నూకరాజు, ముద్దన వెంకట శివరామ ప్రసాద్, శాఖ శంకరుడు, ఎంపీటీసీ సభ్యులు రత్న ముత్యాలు, పోతుల రత్నకుమారి, కోరుకొండ కిరణ్‌కుమారి, మోర్త భీమాబాయి, కె.లోకేష్, చిట్టూరి చలపతి, కొల్లు శ్రీను, కొటికెలపూడి చందు, పేర్ని ఆదినారాయణ మూర్తి, గునిపే విష్ణు, మల్లాడి శ్రీను, కేబుల్ శ్రీను, గంటా దిలీప్ తదితరులు పాల్గొని వైఎస్‌కు ఘనంగా నివాళులర్పించారు.

సంక్షేమానికి చిరునామా వైఎస్సార్

ఐ.పోలవరం: ప్రజారంజక పాలన అందించిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమానికి చిరునామాగా నిలిచారని మండల వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంత్యుత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేశనకుర్రుపాలెంలో పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతి రాజు(శ్రీను), నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిన్నంరాజు బాబ్జిరాజు, ఇందుకూరి రంగరాజు, మోకా రవి పాల్గొన్నారు. ఐ.పోలవరం పంచాయతీ కార్యాలయం వద్ద నాయకులు దంతులూరి రాఘవరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దివంగత భూపతిరాజు సుదర్శనబాబు, వైఎస్సార్ విగ్రహాలకు విత్తనాల శ్రీనివాసరావు, తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాతయింజరంలో పిన్నంరాజు శ్రీనురాజు,జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు, ఎంపీపీ మెర్త రాణి మిరియం జ్యోతి, కె.కృపావరప్రసాద్ తదితరులు వైఎస్సార్‌కు ఘన నివాళి అర్పించారు. మురమళ్ల రాఘవేంద్ర వారధి వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద కాశే రాజుబాబు, కె.గంగబాబు, మట్టపర్తి శివ నివాళులర్పించారు. కొమరగిరిలో ఏలూరి ఆదినారాయణ, సఖిలే వెంకటేశ్వరావు, సాధనాల రంగనాయకులు, ఎదుర్లంక, జి.వేమవరం, జి.మూలపాలెం, గోగుళ్లంక, పశువుల్లంక, టి.కొత్తపల్లి, భైరవపాలెం, తిళ్లకుప్ప తదితర గ్రామాల్లోలో దంగేటి దుర్గా ప్రసాద్, మెర్త చిన్నా, మట్లా గగన వీరుడు, కాటం సత్తిరాజు, అంగాడి సీతారం, చిక్కాల సత్తిబాబు, మెండా వెంకన్నబాబు, దంతులూరి రవివర్మ తదితరులు వైఎస్సార్ విగ్రహాల వద్ద ఘన నివాళి అర్పించారు.

ప్రజల గుండె చప్పుడు వైఎస్సార్

కాట్రేనికోన: దివంగత నేత వైఎస్సార్ ప్రజల గుండె చప్పుడని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీ జిల్లా వైఎస్సా సీపీ ఉపాధ్యక్షుడు నాతి సత్యనారాయణ అన్నారు. కాట్రేనికోనలో మండల పార్టీ కన్వీనర్ నల్లా నరసింహమూర్తి అధ్యక్షతన మంగళవారం వైఎస్సార్ జయంత్యుత్సవం నిర్వహించారు. పల్లంకుర్రులో సర్పంచి నాతి అలివేణి, కందికుప్పలో సర్పంచి చల్లగల వెంకటలక్ష్మి, పల్లంకుర్రులో నాతి సత్యనారాయణ, కందికుప్పలో పార్టీ సీనియర్ నాయకులు ఏడిది సుబ్బారావు, కాట్రేనికోనలో నల్లా నరసింహమూర్తి, పాలెపు ధర్మారావు తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గంటి వెంకటసుధాకర్, మల్లాడి బాబ్జి, మల్లాడి ఏడుకొండలు, నాయకులు కోలాటి సత్యం, చల్లగల అప్పారావు, ఏడిది లక్ష్మణరావు, కాశి హనుమంతరావు, మోకా చంద్రనాగరత్నం, జగడం బాలయ్య, జీటీవీ రావు, అక్కల శివరామకృష్ణ, సలాది తులసిరావు, మునేంద్ర, వాసంశెట్టి శ్రీనివాసరావు, కోటిపల్లి నరేంద్ర రెడ్డి, నల్లా రాంబాబు, మల్లాడి ఆదినారాయణ, ర్యాలి వీరబాబు పాల్గొన్నారు.



ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పొన్నాడ, వైఎస్సార్ సీపీ నేతలు




తాళ్లరేవులో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న శ్రీనివాసరాజు, పాల్గొన్న నాయకులు



కాట్రేనికోనలో వైఎస్సార్ జయంత్యుత్సవంలో పార్టీ శ్రేణులు

ముమ్మిడివరంలో నేడు 'బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీ'

ముమ్మిడివరం: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నియోజవర్గస్థాయిలో బుధవారం ముమ్మిడివరంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురెడ్డి జానకీరామయ్య తెలిపారు. స్థానిక అంబేడ్కర్ కన్వెన్షన్ హాలులో మధ్యాహ్నం 2 గంటలకు సమన్వయ కర్త పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సమన్వయకర్త పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ పలువురు నాయకులు మంగళవారం కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఇతర ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.



ముమ్మిడివరంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న పొన్నాడ తదితరులు

అక్రమ చెరువుల యజమానులకు నోటీసులు ఇస్తాం

సాక్షి ఇంపాక్ట్

అల్లవరం: ఓడలరేవు ఓఎన్‌జీసీ టెర్మినల్ పాడువునా తీరం వెంబడి సీఆర్‌జెడ్ పరిధిలో అనధికారికంగా రొయ్యల చెరువులు తవ్విన వారికి నోటీసులు జారీ చేస్తామని తహసీల్దార్ వీవీఎల్ నరసింహరావు తెలిపారు. మంగళవారం సాక్షిలో 'ఆక్వా చెరువులతో అనర్థాలు' శీర్షికతో వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. సీఆర్‌జెడ్ పరిధిలో ఏలాంటి అనుమతులు తీసుకోకుండా రొయ్యల చెరువులు తవ్విన నిర్వాహకులు, భూ యజమానులకు నోటీసులు ఇవ్వాలని మత్స్యశాఖాధికారి అశ్విని, ఇన్‌చార్జ్ వీఆర్వో బాబ్జిని ఆదేశించామని తహసీల్దార్ తెలిపారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నివేదిక కోరామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువుల తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

అంతర పంటలతో లాభాలు

అమలాపురం రూరల్: కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగుతో రైతులు లాభాలు పొందవచ్చని ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి అన్నారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం చేపట్టిన ఉద్యానవనం కార్యక్రమాన్ని మంగళవారం మండలం చిందాడగరువులో ఆమె నిర్వహించారు. సర్పంచ్ పొనకల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు జెడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్‌గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు, రైతులు మట్ట మహాలక్ష్మి ప్రభాకర్ రావు, పిల్లా బాబులు, ఏపీఓ శ్రీను బాబు, కార్యదర్శి నాగు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాల్లో తనిఖీ

అమలాపురం టౌన్: విద్యాలయాలకు 100 మీటర్ల లోపు పరిసరాల్లో ఉండే దుకాణాల్లో పొగాకు ఉత్పత్తులకు చెందిన పదార్థాలు విక్రయించడం నిషేధమని అమలాపురం పట్టణ సీఐ పి.వీరబాబు ఆయా దుకాణాల యాజమానులకు సూచించారు. పట్టణంలో ఈ నిషేధాన్ని ఉల్లంఘించి పాఠశాలలకు అతి దగ్గరలోనే పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న బడ్డీ దుకాణాలపై సీఐ వీరబాబు బృందం మంగళవారం ఆకస్మిక దాడులు చేశారు. ఆయా దుకాణ యాజమానులకు జరిమానాలు విధించారు. పట్టణంలోని వడ్డిగూడెంలోని విద్యాలయాల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న ఏడు దుకాణాలను సీఐ బృందం గుర్తించింది. దుకాణ యాజమానులకు జరిమానాలు విధించారు. ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాలతో ఈగల్ డిపార్టమెంట్, పోలీస్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా దుకాణాల్లో తనిఖీలు నిర్వహించినట్లు సీఐ తెలిపారు.


పాన్‌షాపుల తనిఖీ

ముమ్మిడివరం: ఆపరేషన్ సేఫ్టీ క్యాంపస్ జోన్‌లో భాగంగా ముమ్మిడివరంలోని పలు విద్యా సంస్థల నుంచి 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న పాన్ షాపులను మంగళవారం ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై డి.జ్వాలాసాగర్ తనిఖీ చేశారు. పలు షాపుల యాజమానుల నుంచి అపరాధ రుసుము వసూలు చేశారు.

అమలాపురం రూరల్: పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో అమలాపురం రూరల్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి వరకు తాలూకా పోలీసులు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ ప్రోగ్రాం నిర్వహించారు. కళాశాలలు, పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులైన గుట్కా, ఖైనీ, మత్తు పానీయాల విక్రయాలు నిషిద్ధమని తాలూకా ఎస్సై శేఖర్ బాబు తెలిపారు. పోలీసులు పాన్‌షాపులపై ఆకస్మిక దాడులు చేశారు. పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న వ్యాపారులకు జరిమానాలు విధించినట్లు ఎస్సై తెలిపారు.

ఉప్పలగుప్తం మండలంలో..

ఉప్పలగుప్తం: విద్యాసంస్థలకు సమీపంలో ఉన్న బడ్డీ షాపుల్లో మంగళవారం ఎస్సై సీహెచ్ రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. పలు షాపుల్లో అమ్ముతున్న పొగాకు ఉత్పత్తులు, మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకుని షాపు యజమానులకు జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో వీఆర్‌వో జీవీ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అమలాపురం వడ్డిగూడెం వద్ద దుకాణాన్ని తనిఖీ చేస్తున్న పట్టణ సీఐ వీరబాబు బృందం

సార్వత్రిక సమ్మెపై సమావేశం

అమలాపురం టౌన్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బుధవారం నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెను అమలాపురంలోని మున్సిపల్ కార్మికులు విజయవంతం చేయాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు కె.సత్తిబాబు పిలుపునిచ్చారు. అమలాపురంలో పలు చోట్ల మంగళవారం కార్మిక సంఘాల సమావేశాలు నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల శ్రీనివాసరావు, కొప్పుల కృష్ణ, నల్లూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సహాయం

అమలాపురం రూరల్: కామనగరువు జంగాలపాలెంలో అగ్ని ప్రమాద బాధితులు కుంచె శాంతమ్మ, వాసంశెట్టి పెద్దిరాజు కుటుంబ సభ్యులకు అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుధా గణపతి, సభ్యులు కలిసి 50 కేజీలు బియ్యం, కిరాణ సరకులు, దుస్తులు, స్టీల్ సామగ్రి మంగళవారం అందజేశారు. అగ్నిప్రమాదం వల్ల సమీప తోటలో 20 కొబ్బరి చెట్లు దగ్ధమైన రైతుకి రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షుడు రవణం వేణుగోపాల్, పూర్వపు మల్టీపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ అనిల్ కుమార్, రీజియన్ చైర్ పర్సన్ బూరగాయల శివరామకృష్ణ, కార్యదర్శి బెహరా వీరహనుమంత రావు, డిస్ట్రిక్ క్వెస్ట్ కోఆర్డినేటర్ జంపన సుమన్ వర్మ, సుగ్గ గోపి, పట్నాల రమణ, చిక్కాల సతీష్, చిట్టిబాబు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాధుల వ్యాప్తిపై అప్రమత్తత అవసరం

అల్లవరం: సీజనల్‌గా వచ్చే మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వ్యాధుల వ్యాప్తిపై క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. గోడిలంక, బెండమూర్లంక పీహెచ్‌సీలో వైద్యాధికారులు బాలరాజు, సూర్యనగేష్ ఆధ్వర్యంలో జాతీయ కీటక జనిత వ్యాధి నివారణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు ప్రజలకు సూచించారు. గోడిలంక పీహెచ్‌సీ వైద్యాధికారిగా బాలరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించడంతో ఆస్పత్రి సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ స్పందన, హెల్త్ సూపర్‌వైజర్ సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.